www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 7 సెప్టెంబర్ 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



హైకోర్టు న్యాయమూర్తితో కలెక్టర్ మర్యాదపూర్వక భేటీ

ప్రజాశక్తి-నెల్లూరు : ఆంధ్రప్రదేశ్ హై కోర్టు న్యాయమూర్తులు డి.వి.ఎస్ఎస్ సోమ యాజులు బుధవారం నగరానికి విచ్చేశారు. నగరంలోని అర్ అండ్‌బి అతిథి గృహంలో ఉన్న ఆయనను మర్యాద పూర్వకంగా కలెక్టర్ ఎం. హరినారాయణన్ కలిసి పూల బొకేను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తి సి.యామిని పాల్గొన్నారు.

హైకోర్టు న్యాయమూర్తితో భేటీ అయిన కలెక్టర్ హరినారాయణన్, జిల్లా జడ్జి యామిని

వైసిపి పాలనలో రాష్ట్రం సుభిక్షం

రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వర్షాలు కురుస్తున్నాయని, పంటల దిగుబడి బాగా పెరిగి రాష్ట్రం సుభిక్షంగా ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నగరంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండటం చూసి ఓర్వలేని ఓ పత్రిక రాష్ట్రంలో కరువు మండలాల జాబితా ప్రకటించాలని కోరడం విడ్డూరంగా ఉందని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి రాష్ట్రంలో కరువు మండలాలను ప్రకటింపచేసి , గతంలో టిడిపి ప్రభుత్వ పాలనతో సమానంగా ఈ ప్రభుత్వం పాలన సాగిస్తుందని ప్రజలకు చెప్పుకోవాలని ప్రయత్నించడం దారుణమన్నారు. సాధారణంగా సెప్టెంబర్ నెలాఖరునాటికి ఉన్న వర్షపాతాన్ని చూసి.. డిజాస్టర్‌మేనేజ్‌మెంట్ అంచనాతో సరిచూసుకుని కరువు పరిస్థితిపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందుతాయని, అవసరాన్ని బట్టి కరువు మండలాల ప్రకటన ప్రభుత్వం చేస్తుందన్నారు. నాలుగేళ్ళ వరుసగా వర్షాలు బాగా కురిశాయి. ఏదో ఒక ఏడు ఉంటే ఇప్పుడు కాస్త వర్షాలు తగ్గుముఖం పట్టాయి.. చంద్రబాబు పర్యటనల పేరుతో ఊళ్ళకొస్తుంటే వరుణదేవుడు మొఖం చాటేస్తున్నాడని ఆని రైతులే చెబుతున్నారన్నారు. ఈ రాష్ట్రానికి అరిష్టం ఏంటంటే చంద్రబాబు దరిద్ర పాదమని చెప్పాలన్నారు. మొన్న ఢిల్లీ వెళ్ళొచ్చాడు. భారతదేశం మొత్తం కరువు వచ్చే పరిస్థితికొచ్చిందని ఎద్దేవా చేశారన్నారు. చంద్రబాబు విపరీతమైన ఫ్రస్టేషన్ లోకి వెళ్లారని, ప్రస్తుతం ఐటి నోటీసుల నుంచి బయటపడటానికి రకరకాల కథలు అల్లుతున్నారన్నారు. కొన్ని పత్రికలు చంద్రబాబు నోటీసుల గురించి రాయకుండా, మాట్లాడకుండా కప్పిపుచ్చుతూనే ఏదో రకంగా ముఖ్యమంత్రి మీద, వైసిపి ప్రభుత్వం మీద, మైండ్ గేమ్ బురదచల్లుతున్నాయన్నారు. రాష్ట్రంలోని పథకాలు బ్రహ్మాండమైనవని టి సిఎం కెసిఆర్ చెప్పడాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మార్గదర్శి చిట్ ఫండ్ మరో శారద చిట్ ఫండ్ కన్నా దారుణంగా తయారయ్యే పరిస్థితి ఏర్పడుతుందన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న మంత్రి కాకాణి

మెడికల్ డైరెక్టర్‌ను సత్కరిస్తున్న నాయకులు

మెడికల్ డైరెక్టర్‌కు సన్మానం

ప్రజాశక్తి-నెల్లూరు

నగర పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర మెడికల్ డైరెక్టర్ డాక్టర్ నరసింహను ఎపి ప్రభుత్వ డాక్టర్స్ అసోసియేషన్ ఘనంగా సన్మానించింది. బుధవారం నగరంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రభుత్వ వైద్యులు , సిబ్బంది , రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు తన శక్తి మేరకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సూపరింటెండెంట్ డాక్టర్ నరేంద్ర, ప్రిన్సిపాల్ డాక్టర్ జమున, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ కళారాణి, ప్రొఫెసర్, అసోసియేట్ , అసిస్టెంట్ ప్రొఫెసర్లు, డాక్టర్ ఐ వి రామచంద్రరావు, డాక్టర్ మస్తాన్ భాష, డాక్టర్ గంగాధర్, డాక్టర్ రాజ్యలక్ష్మి ,డాక్టర్ నాగ మునయ్య, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ మాధవి,డాక్టర్ జయ చంద్ర, డాక్టర్ రోజా రమణి, డాక్టర్ మాధవి, డాక్టర్ శాంతి శ్రీ ,డాక్టర్ లక్ష్మీప్రసన్న, డాక్టర్ భవాని, డాక్టర్ సత్య వర్ధన, డాక్టర్ రాయుడు, డాక్టర్ రమణమూర్తి డాక్టర్ కష్ణమూర్తి, డాక్టర్ వీరనారాయణ, డాక్టర్ రాజమ్మ, డాక్టర్ గిడియన్, డాక్టర్ సతీష్, డాక్టర్ సుశీల్ పాల్గొన్నారు.

రామాయపట్నం పోర్టులో

స్థానికులకే ఉద్యోగావకాశాలు కల్పించాలి

డివైఎఫ్ఐ డిమాండ్

ప్రజాశక్తి-ఉలవపాడు : ప్రభుత్వాలు మారుతున్నాయి గానీ, విద్యార్థుల, నిరుద్యోగుల సమస్యలు తీరడం లేదని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.వి. రమణ విమర్శించారు. జిల్లాలో విద్యారంగ, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 5 నుంచి 10 వరకు జరుగుతున్న జీపు జాతా బుధవారం ఉలవపాడు మండల కేంద్రానికి చేరింది. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక స్కూల్ వద్ద విద్యార్థులు స్వాగతం పలికారు. హై స్కూల్ వద్ద నుంచి బస్టాండ్ వరకు ప్రదర్శన జరిగింది. జాతాలో పాల్గొన్న జిల్లా నాయకులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. జాతాను ఉద్దేశించి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎంవి రమణ, ఎస్ఎఫ్ఐ మాజీ ప్రకాశం జిల్లా కార్యదర్శి జివిబి కుమార్ మాట్లాడారు. నాయకులు మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు మేము అధికారంలోకి వస్తే మీ సమస్యలు పరిష్కరిస్తాం, 'మీ రాతలు మారుస్తాం అని ప్రకటనలు చేశారని,ఆచరణలో విస్మరించారని విమర్శించారు. విద్యార్థులు, నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. నోటిఫికేషన్లు జారీ చేయలేదన్నారు. రామాయపట్నం పోర్టులో స్థానికులకు ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన ప్రభుత్వం ఆచరణలో తమ అనుయాయులకు కట్టబెడుతుందని, ఫలితంగా నిజమైన నిరుద్యోగులకు అన్యాయం జరుగుతుందన్నారు. నిరుద్యోగులకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతామని పిలుపునిచ్చారు. బాలుర ఎస్‌సి హాస్టల్లో చదువుతున్న విద్యార్థులు తమకు కాస్మోటిక్స్, మెస్ ఛార్జీలు పెంచాలని వినతిపత్రం అందజేశారు. జాతాలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి.శ్రీను వాసులు, జిల్లా నాయకులు వి నరేంద్ర బి.బాలాజీ, ఎన్.సుమంత్, నెల్లూరు జిల్లా అధ్యక్షుడు బి.వి నరసింహ, జిల్లా నాయకులు వంకరాగి శ్రీనివాసులు.వి. నరసింహ,గోను .చైతన్య, ఎస్ఎఫ్ఐ ఉలవపాడు మండల కార్యదర్శి సంకూరి అజయ్, మండల నాయకులు చింతల సుమంత్ ధారా.శివ ఉన్నారు.

మాట్లాడుతున్న డివైఎఫ్ఐ నాయకులు

'నిమ్మ' ధరలకు రెక్కలు

కాయ రూ. 8.00

ప్రజాశక్తి-కందుకూరు

నిమ్మకాయల ధరలు నింగిని ఒటుతున్నాయి. ఒక్క నిమ్మకాయ ధర గతంలో ఎన్నడూ లేని విధంగా రూ. 8 పలుకుతుంది. 10 కాయలు అయితే రూ80 పలుకుతుంది. పెళ్ళిళ్ళ సీజన్ కావడం తోపాటు శ్రావణమాసం కొనసాగుతుండడంతో నిమ్మకాయల ధరలకు రెక్కలు వచ్చాయి. పంట దిగుబడి తక్కువగా ఉండడం కందుకూరు ప్రాంతానికి అవసరమైనన్ని నిమ్మకాయలు రాకపోవడంతో ధరలు ఒక్కసారిగా పెరిగాయి. నిమ్మకాయలు కొనుగోలు చేయడానికి పోయిన ప్రజలు ధరలు చూసి నోర్లు వెళ్ల పెడుతున్నారు. ఈ పరిస్థితి ఇంకొంత కాలం కొనసాగుతుందని పంట దిగుబడి కందుకూరు పరిసర ప్రాంతాలలో లేకపోవడమే ఇందుకు కారణమని వ్యాపారులు చెప్తున్నారు. ఏది ఏమైనా నిన్న మొన్నటి వరకు టమాటాల ధర మోత మోగించగా ఇప్పుడు నిమ్మకాయల ధర దడ పుట్టిస్తుంది.

మంత్రి సురేష్ వ్యాఖ్యలు సరికాదు : సిపిఐ

ప్రజాశక్తి-కందుకూరు : గుగూల్ లో గురువులు సమానం కాదని విద్యాశాఖ మంత్రి సురేష్ చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని ఎస్‌టియు మాజీ రాష్ట్ర నాయకులు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి మాల కొండయ్య ఖండించారు. గూగుల్ ఎప్పటికీ గురువుకి సమానం కాదన్నారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో మాలకొండయ్య మాట్లాడుతూ ఉన్నత విద్య అభ్యసించిన విద్యాశాఖ మంత్రి సురేష్ బాధ్యత రాహిత్యంగా ఉపాధ్యాయులపై వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. విద్యార్థులను మంచి పౌరులుగా తయారు చేసేది కూడా ఒక గురువన్న వాస్తవాన్ని మంత్రి మరవటం ఆయన పరిజ్ఞానానికి నిదర్శనమన్నారు.

టిడిపి కార్యకర్తలకు సూచనలు

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్ల ఐటిడిపి ఇన్‌ఛార్జ్ నేతలతో భవిష్యత్తుకి గ్యారంటీ ఔట్ రీచ్ శిక్షణ తరగతులపై పొంగూరు నారాయణ చర్చించారు. బుధవారం ఆయన ఐటిడిపి ఇన్‌ఛార్జీల నాయకులకు క్షేత్రస్థాయిలో ఎదురౌతున్న సాంకేతిక సమస్యలపై చర్చిలు నిర్వహించి ఆయా సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేశారు. మండలానికి ఒక రోజు చొప్పున శిక్షణ ఇవ్వాలని సూచించారు. తరగతుల్లో అన్ని రకాల సందేహాలు నివత్తి అయ్యేలా చూడాలని లీడర్లకు సూచించారు. శిక్షణ తరగతులు కోసం పార్లమెంట్ కి ఒక మొబైల్ ప్రొజెక్టర్ అందజేయనున్నట్లు తెలిపారు. వీలైనంత త్వరగా శిక్షణ తరగతులు పూర్తి చేయాలన్నారు. ప్రతి నెల రెండవ వారం తరగతులు నిర్వహించాలని ఆదేశించారు.

కందుకూరుకు చేరిన పాదయాత్ర

ప్రజాశక్తి-కందుకూరు : రానున్న 2024 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి రెండో ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిసూ ముస్లిం యువ నాయకులు మార్కాపురం నుంచి ఇచ్చాపురం వరకు మొత్తం 4, 200 .కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టారు. దీనిలో భాగంగా వారు బుధవారం సాయంత్రం కందుకూరు పట్టణంలోని ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాదయాత్రను చేపట్టిన రాష్ట్ర నాయకులు షేక్ జిలాని బాషా మాట్లాడారు. షేక్ నాయబ్ గౌస్ ,సయ్యద్ ఖాసిం ,షేక్ అబ్దుల్ అ జీజ్, బాలు యాదవ్ పాల్గొనగా.. లిజిల్లా వక్ఫ్ బోర్డ్ సభ్యులు షేక్ సందాని బాష, వైకాపా యువ నాయకులు షేక్ రహీమ్ వారిని పట్టణంలోనికి ఆహ్వానించారు.

ఆహార పొట్లాలు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు

ఉన్న వారి ఆకలిని తీరుద్దాం వాళ్ళ కళ్ళల్లో ఆనందాన్ని చూద్దాం... అనే నినాదంతో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా బుధవారం శ్రీ కష్ణాష్టమి పర్వదినం సందర్భంగా శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ సభ్యుని సహకారంతో పట్టణ వీధుల్లో తిరుగుతూ ఉండే యాచుకులకు నిరాశ్రయులకు మధ్యాహ్న భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. కందుకూరు పట్టణం కోవూరు రోడ్డులో ఉన్న స్వర్ణ స్వయంకషి మానసిక వికలాంగుల ఆశ్రమంలో పిల్లలకు అల్పాహారం ఏర్పాటు పంపిణీ చేశారు. శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవాహృదయ రవ్వా శ్రీనివాసులు శ్రీ వాసవి సత్ర సముదాయాల మీడియా ఛైర్మన్ చక్కా వెంకట కేశవ రావు, చక్కా చైతన్య గుప్తా, జయవరపు కిషోర్ పాల్గొన్నారు.

'యువగళం' వలంటీర్లపై కేసులు సరికాదు

మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు

వైసిపి పాలనలో రాష్ట్రంలో స్టేట్ టెర్రరిజం పెరిగిపోయిందంటూ మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం ఆయన నగరంలోని టిడిపి జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాలోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్రకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు తిరిగి మావాళ్ల పైనే కేసులు బనాయిస్తున్నారని, పుంగనూరు, తంబళ్లపల్లి నియోజకవర్గాల్లో చంద్రబాబు నాయుడు కాన్వాయ్ పై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన తమ్ముడు ఆధ్వర్యంలో దాడికి పాల్పడ్డారన్నారు. 200 రోజుల పాటు సవ్యంగా యువగళం పాదయాత్ర సాగిందన్నారు. లోకేష్ బాబుకు రక్షణగా ఉన్న వలంటీర్లు, కార్యకర్తలు మరొకరి జోలికి పోయే ప్రసక్తే లేదన్నారు. వైసిపి వాళ్లే మా కార్యక్రమాల దగ్గరకు వచ్చి అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు..దాడులు జరుపుతున్నారని ఆరోపించారు. టిడిపి కార్యకర్తలపై దాడి చేసి తిరిగి మావాళ్లలోనే 400 మందికి పైగా అక్రమ కేసులు బనాయించారు. వైసిపి కార్యకర్తల్లో ఒక్కరిపై కూడా పోలీసులు కేసు నమోదు చేయలేదన్నారు. ఇప్పటికి 160 మందిని నాన్ బెయిలబుల్ సెక్షన్లతో అరెస్టు చేశారని, అంతటితో ఆగకుండా ఎఫ్ఐఆర్ లో ఇతరులు అని పేర్కొని ఏ రోజుకి ఆ రోజు కొత్త పేర్లు యాడ్ చేసుకుంటూ పోతున్నారన్నారు.పోలీసులు, వైసీపీ నేతల తీరుతో వెయ్యి మందికి పైగా ఊళ్లు వదిలిపెట్టిపోయే పరిస్థితి నెలకొందన్నారు.సంగంలో వలంటీర్లు, బీఎల్వోలతో మీటింగులు పెట్టి మరీ టీడీపీ సానుభూతి పరుల ఓట్లను తొలగిస్తుంటే జిల్లా ఉన్నతాధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అధికార పార్టీకి అండగా నిలుస్తునర్న అధికారులకు ఎన్నికల కమిషన్ చేతిలో భంగపాటు తప్పదని హెచ్చరించారు.

మాట్లాడుతున్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

జయమ్మకు నివాళి

ప్రజాశక్తి - లింగసముద్రం

లింగసముద్రం, పంచాయితీలోని జంపాలవారిపాలెం గ్రామానికి చెందిన తెలుగు యువత నాయకులు తోపూరి రమేష్, తల్లి జయమ్మ దశదిశ కర్మకు కందుకూరు నియోజ కవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం హాజరయ్యారు. జయమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాలర్పించారు. నెల్లూరు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్, మండల టిడిపి అధ్యక్షులు వేముల గోపాలరావు,వలేటివారిపాలెం టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, టిడిపి నాయకలు చిత్ర పటానికి పూలమాల వేసి నివాలర్పించారు.

జయమ్మ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఇంటూరి

26వ డివిజన్‌లో

'బాబు ష్యూరిటీ -భవిష్యత్తుకు గ్యారెంటీ'

ప్రజాశక్తి-నెల్లూరు

రూరల్ నియోజకవర్గ పరిధిలోని 26వ డివిజన్, జ్యోతి నగర్ లో బాబు షఉ్యరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి , రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన వెంటనే 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి పథకంలో ప్రతి నెల రూ.1500లు అందజేస్తారన్నారు. అదే విధంగా తల్లికి వందనం పేరుతో ప్రతి ఇంటిలో చదువుకొనే ప్రతి బిడ్డకు ఏడాదికి రూ. 15 వేలు ఆ బిడ్డ తల్లికి ప్రభుత్వం అందజేస్తుందన్నారు. దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదిలో 3 గ్యాస్ సిలిండర్‌ను ఉచితంగా అందజేస్తామన్నారు. రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి మహిలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో 26వ డివిజన్ కార్పొరేటర్ బూడిద సుప్రజ, టీడీపీ నాయకులు బూడిద పురుషోత్తం యాదవ్, తెలుగు దేశం పార్టీ డివిజన్ ఇంచార్జ్ గలాజు శివాచారి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ జలదంకి సుధాకర్, క్లస్టర్ ఇంచార్జ్ అల్లాభక్షు, షణ్ముఖ పూర్ణిమ, ఎల్.పి. కష్ణా రెడ్డి, నరసింహయ్య ముదిరాజ్, బ్రహ్మదేవి సుబ్బయ్య, కొమ్మి శంకరయ్య, ఎస్. మాధవి, వల్లెపు దయాకర్, రాజేష్, జావీద్, హరీష్ రెడ్డి, కార్తీక్, ఇలియాజ్, రఫీ, శంకర్, జహీర్, ఇర్ఫాన్, మునాఫ్, రేణు, ఉప్పల శ్రీనివాసులు, తాటిపర్తి శ్రీనివాసులు, జుబేర్, నస్రు, సర్దార్, ప్రసాద్, ఎజాస్, వినోద్, హేమంత్, ఇమ్రాన్, శాంతి, విజయ, తిరుపతి, చంద్ర, చిట్టిబాబు, సుబ్బరాజు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు అంకమ్మ తల్లి దేవాలయంలో నూతన అంకమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టకై హైకోర్టు బుధవారం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దేవాలయంలో గతంలో ఉన్న పాత విగ్రహాన్ని ప్రతిష్టించే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతూ కందుకూరుకి చెందిన పువ్వాడ రమణయ్య, అనందపురం గ్రామానికి చెందిన తలపనేని నర్సింగరావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ చేపట్టిన హైకోర్టు కేసును గతంలో బుధవారానికి వాయిదా వేసింది. విగ్రహ ప్రతిష్టకు రెండు నెలల కిందటే ముహూర్తం పెట్టారు. ఏర్పాట్లు చకాచకా జరుగుతున్న తరుణంలో పాత విగ్రహాన్ని పెట్టాలంటూ హైకోర్టుని ఆశ్రయించగా కోర్టు కొత్త విగ్రహాన్ని ప్రతిష్టిం చడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. హైకోర్టు ఉత్తర్వులు ఎలా వస్తాయని తర్జనభజనలో భక్తులు ఉన్నారు. అయినా ఈ నెల నాలుగో తేదీ నుంచి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి తో పాటు కమిటీ సభ్యులు నిర్వహిస్తున్నారు. కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో భక్తులు ఊపిరి పీల్చుకున్నారు.

విగ్రహానికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

కార్మికులు పోరాడి సాధించుకొన్న హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని సిపిఎం మండల కార్యదర్శి వేగూరు వెంకయ్య, సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజాలు విమర్శించారు.భవన నిర్మాణ కార్మిక సంఘం జాతీయ సమావేశాలను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం తోటపల్లిగూ డూరు మండలం మండలం నరుకూరు సెంటర్లోని కామ్రేడ్ జక్కా వెంకయ్య స్మారక సిఐటియు కార్యాలయం వద్ద భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం జరిగింది. అధ్యక్ష కార్యదర్శులు మారుబోయిన వెంకట శేషయ్య అన్నం పుట్టయ్యలు అధ్యక్ష తన జరిగిన ఈ కార్యక్రమంలో వెంకయ్య, రాజాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులని కాలరాసే విధంగా చట్టాలు రూపొం దిస్తున్నాయని ఆరోపించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం నిధులు కార్మికులకి వినియోగిం చకుండా సంక్షేమ పథకాల రూపంలో దారి మళ్లించడం అన్యాయమని వెంకయ్య, రాజాలు ధ్వజమెత్తారు. కార్మిక హక్కులను కాపాడుకోనేం దు కోసం భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వ ర్యంలో జాతీయ సమావేశాలు నెల్లూరులో ఈ నెల 15 ,16, 17 తేదీలలో నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు. ఈ సందర్భంగా ఈ నెల 14వ తేది సాయంత్రం 4 గంటలకు విఆర్సి గ్రౌండ్ నుండి ముత్తుకూరు గేట్ సెంటర్ వరకు భారీ ర్యాలీ చేపడుతున్నట్లు వెంకయ్య, రాజా తెలిపారు. అనంతరం ముత్తుకూరు గేట్ సెంటర్ వద్ద బహిరంగ జరుగు తుందన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

బహిరంగ సభను జయప్రదం చేయండి : సిపిఐ

ప్రజాశక్తి-కందుకూరు : రాష్ట్రాన్ని రక్షించండి- దేశాన్ని కాపాడండి అనే నినాదంతో సిపిఐ ఆధ్వర్యంలో జరుగుతున్న బస్సు యాత్ర ఈనెల 8వ తేదీన సాయంత్రం 4 గంటలకు తిరుపతిలో ముగింపు బహిరంగ సభ జరుగుతుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి మాలకొండయ్య తెలిపారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో పి. మాలకొండయ్య మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పేదలపై అధిక భారాలు మోపుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తూ రాజ్యాంగ హక్కులను కాలరాస్తు న్నారన్నారు. సామాన్యులు జీవన విధానానికి ఇబ్బందికరంగా తయారైన పరిస్థితులను వ్యతిరేకిస్తూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని కేంద్రంలో నరేంద్ర మోడీని గద్దె దింపడమే లక్ష్యంగా తిరుపతిలో సభ నిర్వహిస్తు న్నామని, ఆ సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా, రాజ్యసభ సభ్యులు బినయ్ విశ్వం, సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ, సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామకష్ణ హాజరైతారని తెలిపారు. సిపిఐ కందుకూరు నియో జకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, కార్యవర్గ సభ్యులు షేక్ హుస్సేన్, మురళి, నత్తా రామారావు పాల్గొన్నారు, ఆదినారాయణ పాల్గొన్నారు.

వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్ : కృష్ణాష్టమి వేడుకలు స్థానిక మినీ బైపాస్ రోడ్‌లోని అంతర్జాతీయ శ్రీకష్ణ చైతన్య సంఘం ఇస్కాన్ సిటీలోని శ్రీకష్ణ మందిరంలో బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీకష్ణ జన్మాష్టమి సందర్భంగా కష్ణుని విగ్రహానికి ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులు విరివిగా పాల్గొని శ్రీకష్ణుని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ : నగరంలోని వాడవాడలో వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు జరుపుకున్నారు. ఎన్టీఆర్ నగర్, బాలాజీ నగర్ తదితరచోట్ల శ్రీకష్ణుని ప్రతిమలు అతి సుందరంగా ఏర్పాటు చేశారు. చిన్నారులు శ్రీకష్ణుని ,గోపికల వేషధారణ చూపరులను ఆకట్టుకున్నాయి.

డ్రెయిన్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్ : స్ట్రాంగ్ వాటర్ డ్రై నిర్మాణానికి నగర ఎంఎల్ఎ అనిల్‌కుమార్ శంకుస్థాపన చేశారు. స్థానిక 8,9 డివిజన్లోని హిమాలయ స్కూల్ నుంచి నజీర్ తోట మీదుగా సిబి నగర్ స్కూలు వరకు స్టాంప్ వాటర్ డ్రెయినను 170 లక్షల రూపాయల అంచనా విలువలతో చేపట్టే పనులకు తడికల బజార్ సెంటర్లో శిలాఫలకానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం ఎంతో అభివద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. అందులోని భాగంగా నెల్లూరు నగరం కూడా అభివద్ధి పథంలో నడుస్తుందని సంతప్తిని వ్యక్తం చేశారు. 8వ డివిజన్ కార్పొరేటర్ కామాక్షి దేవి ఎనిమిదో డివిజన్ ఇన్‌ఛార్జి డి.రఘు, పదో వార్డు కార్పొరేటర్ కిన్నెర ప్రేమ్ కుమార్, 5వ వార్డు కార్పొరేటర్ రవి పాల్గొన్నారు.

వధూవరులకు ఆశీర్వాదం

ప్రజాశక్తి-కందుకూరు

వలేటివారిపాలెం మండలం, చుండి పంచాయితీ కాకర్ల పాలెం గ్రామంలో నల్లబోతుల వెంకట్రావు - అంజలి కుమార్తె అఖిల - చైతన్య వివాహ వేడుకకు పలువురు ముఖ్యులు హాజరయ్యారు. వధూవరులను నెల్లూరు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ తదితరులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

ప్రజాశక్తి - లింగసముద్రం : మండంలోని రాళ్లపాడు గ్రామానికి మద్దెల రమేష్, అనురాధ కుమార్తె వివాహనికి ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి బుధవారం హజరై వధువును ఆశీర్వాదించారు. మండల పరిషత్ అధ్యక్షులు పెన్నా కృష్ణయ్య, మండల వైసిపి కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి,తోకల కొండయ్య,జెసిఎస్ కన్వీనర్ వరికూటి క్రిష్ణారెడ్డి,చినపవని సర్పంచ్ దామా సీతారామయ్య,వైసిపి నాయకులు వధువును ఆశీర్వాదించారు.

వధువును ఆశీర్వాదిస్తున్న ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి

గృహ సారథులకు సూచనలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : జగనన్న సచివాలయ కమిటీ కన్వీనర్ తలమంచి సురేంద్రబాబు బుధవారం వైసిపి గృహసారథులు, వాలంటీర్లు, కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన తోటపల్లి గూడూరు మండలంలోని మాచర్లవారిపాళెం, మల్లికార్జునపురం, మాచర్లవారిపాళెం సచివాలయాల్లో సమావేశాలు ఏర్పాటు చేశారు. సురేంద్ర బాబు మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా వుం డాలని సూచించారు. ప్రతిపక్ష టిడిపి కుట్రలు, కుతంత్రాల విషయంలో అప్రమత్తంగా, ఉండాలని సూచించారు. స్థానిక వైసిపి నాయకులు, గృహ సారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై మాట్లాడితే కేసులా..

- అక్రమ కేసులకు భయపడేది లేదు
- తామూ ప్రయివేటు కేసులు వేసేందుకు సిద్ధం
- ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక

ప్రజాశక్తి-కావలి

ప్రజా సమస్యలపై ప్రతిపక్ష పార్టీలు గొంతెత్తి నిరసనలు తెలిపితే అధికారులు అక్రమంగా కేసులు బనాయించడం దుర్మార్గపు చర్య అని ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక నాయకులు పేర్కొన్నారు. అక్రమ కేసులను తక్షణమే ఉపసంహరించు కోవాలని, లేని పక్షంలో ఆ అధికారులపై తాము కూడా ప్రయివేటు కేసులు వేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు వేదిక కన్వీనర్ కరవది భాస్కర్ (సిపిఐఎంఎల్), వేదిక సభ్యులు చింతాల వెంకట్రావు (కాంగ్రెస్), పసుపులేటి పెంచలయ్య (సిపిఎం), జ్యోతి బాబురావు, దేవకుమార్ (టిడిపి), అళహరి సుధాకర్ (జనసేన), బలిజేపల్లి వెంకటేశ్వర్లు (సిపిఐ), పసుపులేటి వెంకటేశ్వర్లు, పిఎస్ఆర్ ట్రస్ట్ సభ్యులు హెచ్చరికలు చేశారు. బుధవారం పట్టణంలోని జర్నలిస్టుక్లబ్‌లో వారు మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. కావలి నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం వస్తున్న ప్రతిపక్షాలపై అధికారులు అక్రమంగా కేసులు బనాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ చేస్తున్న అవినీతి దోపిడీలపై చర్యలు తీసుకోకపోగా వాటిని ప్రశ్నిస్తున్న వారిపై తప్పుడు కేసులు బనాయించడం విచారకరమన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడడం, సమాజంలో జరుగుతున్న అవినీతి దోపిడీలపై ప్రశ్నించడం ప్రతిపక్షాలుగా తమ విధి అన్నారు. అయితే అటువంటి తమపై అధికారులే కక్షపూరితంగా కేసులు బనాయిం చడం దోపిడీని, అవినీతిని సమర్ధించడ మేనని అన్నారు. సహజ వనరులను దోపిడీ చేస్తున్న, పర్యావరణాన్ని విధ్వంసం చేస్తున్న, దళితులపై దాడులు చేస్తున్న వారికి అధికారులు ఎందుకు వత్తాసు పలుకుతున్నా రని ప్రశ్నించారు. దోపిడీకి అవినీతికి పాల్పడుతున్న వారి నుండి పెద్ద మొత్తంలో ముడుపులు తీసుకుని ప్రజలు, ప్రతిపక్షాలపై కేసులు పెడుతున్నారని విమర్శించారు. ప్రజాసమ స్యల పరిష్కారంలో విఫలమైన అధికారులు దోపిడీదారులకు అవినీతి పరులకు అండగా ఉండడం ప్రజాస్వామ్యాన్ని కూని చేయడ మేనని తెలియజేశారు. అధికార పార్టీ రెచ్చగొట్టే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, దానిని తొలగించమని అడిగితే అధికారులు స్పందించకపోతే ఎదుట వారు ఫ్లెక్సీ వేశారని, వారిపై కేసులు బనాయించటం సిగ్గు చేటన్నారు. అలానే ఫ్లెక్సీలు కట్టుకొని పోస్టర్లు అంటించుకుని జీవనం సాగించే దళిత కూలీలపై అక్రమంగా కేసులు బనాయించి, విచక్షణా రహితంగా చావబాది, దోపిడీదారుల అవినీతిపరుల మెప్పుపొందడం అమానవీయమన్నారు. చివరకు కావలి ఎంఎల్ఎ తన స్థాయిని మరిచి దిగజారి కూలీలపై అక్రమకేసులు పెట్టించి పోలీసులతో చితక బాదించిన వైనం క్షమించరానిదని అన్నారు. తక్షణమే దళిత కూలీలపై విచక్షణారహితంగా చావబాదిన పోలీస్ అధికారులపై, అక్రమకేసులు బనాయించిన మున్సిపల్ అధికారులపై క్రిమినల్ కేసులు, ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దళిత కూలీలు అవమానంగా భావించి వారేమైనా చేసుకోకూడనిది ఏమైనా చేసుకుంటే అందుకు ఎంఎల్ఎ, పోలీసు, మున్సిపల్ అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరిం చారు. దళితులను వేధించడం ఆత్మహత్యకు పాల్పడేటట్లుగా చేయడం, ఆత్మహత్య చేసుకునేలా వేధించడం పోలీస్ అధికారులకు ఆనవాయితీగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ దోపిడీకి అవినీతికి వత్తాసు పలికిన అనేకమంది ఐఎఎస్ అధికారులే జైళ్ల పాలైన విషయాలను కావలి అధికారులు దృష్టిలో ఉంచుకొని ప్రవర్తించాలని హితవు పలికారు. కావలి ఎంఎల్ఎ చేస్తున్న సహజవనరుల దోపిడీ, అవినీతి దళితులపై దాడులకు వత్తాసు పలుకు తున్న అధికారులు కావలికి పెద్ద శాపంగా మారారన్నారు. వీరిపై చట్టపరమైన చర్యలకు వేదిక సిద్ధపడుతుందన్నారు. సమావేశంలో సిపిఐ కార్యదర్శి నాగరాజు, టిడిపి నాయకులు నారాయణ, సునీల్, వేణు, సయ్యద్ అబ్దుల్ హఫీజ్, జనసేన నాయకులు గడే నాగార్జున, ప్రవీణ్, తదితరులున్నారు.

జర్నలిస్ట్ క్లబ్‌లో మాట్లాడుతున్న ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక నాయకులు

క్రికెట్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-జలదంకి

వంటేరు వరదారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మాజీ ఎంఎల్ఎ వంటేరు వేణుగోపాల్ రెడ్డి ఆర్థిక సహాయంతో బ్రాహ్మణక్రాక పంచాయతీ లోని బికె అగ్రహారం గ్రామంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను బుధవారం సర్పంచ్ ఇండ్ల సుధాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదమని, క్రీడలతో యువతకు మానసిక వికాసం కలుగుతుం దన్నారు. క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల స్నేహ భావం పెంపొందుతుందని తెలిపారు. ప్రతి క్రీడా కారుడు క్రీడా స్ఫూర్తితో ఆడి, గెలుపోటము లను సమానంగా స్వీకరించాలని సూచించారు. జిల్లా స్థాయిలో 30 టీములు పాల్గొనే ఈ టోర్నమెంట్లో మొదటి బహుమతిగా రూ.20వేలను, ద్వితీయ బహుమతిగా రూ.15వేలను తృతీయ బహుమతిగా రూ.10వేలను మాజీ ఎంఎల్ఎ వంటేరు వేణుగోపాల్‌రెడ్డి అందజేస్తారని తెలిపారు. ఆర్గనేజర్లుగా వల్లెపు చందు, బండారు విష్ణువర్ధన్ రెడ్డి నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో గంగపట్ల మాలకొండయ్య, వల్లెపు ఏడుకొండలు, బండారు తిరపతిరెడ్డి, వేలమూరి వెంకటేశ్వర రెడ్డి, దేవరపల్లి మాల్యాద్రిరెడ్డి, మదన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

ఓట్ల పరిశీలన బాధ్యతగా చేయాలి

ప్రజాశక్తి-వరికుంటపాడు

వరికుంటపాడు పంచాయతీలోని కనియంపాడు గ్రామంలో బుధవారం డోర్ టూ డోర్ ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని బిఎల్ఓలు, ఎఇఆర్ఓలు సూపర్‌వైజర్లు బాధ్యతగా నిర్వహించాలని డిప్యూటీ కలెక్టర్, ఉదయగిరి నియోజకవర్గ ఎన్నికల ప్రత్యేక అధికారి ఎం.వి.సుధాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఎల్ఓలు తొలగించిన, శాశ్వతంగా వలసలు వెళ్లిన, చనిపోయిన, డబుల్ ఎంట్రీ ఓటర్లను క్షేత్రస్థాయిలో ఓటర్ల సమీక్షంలో పరిశీలన జరిపారు. ఓటు తొలగించిన వారి ఇంటికి వెళ్లి వాస్తవంగా తొలగించారా లేక ఇతర కారణాల వల్ల తొలగించారా అనే విషయంపై విచారించారు. ఉద్దేశపూర్వకంగా ఓట్లు తొలగిస్తే ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందిపై చర్యలు తప్పు అన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ సయ్యద్ ఇక్బాల్, విఆర్ఓ శేషారెడ్డి, సర్పంచ్ కొండిపోగు దిలీప్, సూపర్‌వైజర్ సుభాని, తదితరులు పాల్గొన్నారు.

తొలగించిన ఓట్లపై పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి : గతంలో తొలగించిన ఓట్లపై పునపరిశీలనను ఆత్మకూరు, ఉదయగిరి రెండు నియోజక వర్గాల ఎన్నికల ప్రత్యేక అధికారి డిప్యూటీ కలెక్టర్ ఎం.సుధాకర్ బుధవారం ఆకస్మిక పరిశీలన చేపట్టారు. పట్టణంలోని యూనియన్ రోడ్డు, శివాలయం బజారు, సినిమాహాల్ సెంటర్, మార్కెట్ సెంటర్, తదితర ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి తొలగించిన ఓట్లు సరైనవి కాదా అని కుటుంబీకులను అడిగి తెలుసుకున్నారు. సంబంధించిన ధృవపత్రాలు పరిశీలించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, మహిళా పోలీస్, బిఎల్ఓలు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పురపాలక పరిధిలోని పలు పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయు లుగా ఎంపికైన ఉపాధ్యాయులకు బుధవారం పట్టణంలోని త్రికోటేశ్వర కళ్యాణ మండపం లో లైన్స్‌క్లబ్ నిర్వాహకుల ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయుల ను శాలువాలు కప్పి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో లైన్స్‌క్లబ్ నిర్వాహకులు ఎం.వెంకటేశ్వర్లు, సోమిశెట్టి కిరణ్ కుమార్, ఎన్ సంతోష్ కుమార్, సుబ్రహ్మణ్యం, తదితరులున్నారు.

ఇంజనీరింగ్ కళాశాలలో... ఆత్మకూరు ఆంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ అధ్యాపకులుగా ఎంపికైన అధ్యాపకులకు బుధవారం కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించి ఆధ్యాపకులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జెవివి నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-దగదర్తి : దగదర్తి జెవివి నూతన కమిటీని బుధవారం ఎన్నుకు న్నారు. స్థానిక జక్కా వెంకయ్య విజ్ఞాన కేంద్రంలో జన విజ్ఞాన వేదిక 17వ మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా జెవివి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాలేషాబాషా మాట్లాడుతూ సైన్స్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ కాలేషా బాషా, కామయ్య, ఎం వి చలపతి, జెవివి అధ్యక్షులు యు ఉదయభాస్కర్, ప్రధాన కార్యదర్శిగా కె కృష్ణ రెడ్డి, కోశాధికారి చరణ్, ఉపాధ్యక్షులు జానకిరామ్, టి.బుజ్జయ్య, హరికృష్ణ, వెంకటేశ్వర్లు, చెంచయ్య, యానాదయ్య, కార్యదర్శులు భాస్కర్ రావు, ఎం.రాము, కృష్ణ కుమార్, సీనయ్య, శ్రీనివాసులు, మాధవి, సబ్ కమిటీ సభ్యులు, చెకుముకి పబ్లికేషన్ సభ్యులను ఎన్నుకున్నారు.

స్థలం ఇవ్వడం అభినందనీయం

ప్రజాశక్తి-కొడవలూరు : ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటుకు గ్రామానికి చెందిన గండవరపు వెంకట సుబ్బరామిరెడ్డి స్థలం దాతృత్వమివ్వడం అభినందనీయ మని ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి కొనియాడారు. మండలం లోని దామేగుంట చలివేంద్రంలో ఎంపి పిల్లి సుభాష్ చంద్రబోస్ రూ.5 లక్షలు, ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి రూ.2 లక్షల నిధులతో నిర్మించిన ఆర్వో ప్లాంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామానికి శుద్ధిచేసిన మంచి నీటిని అందించాలన్న సదుద్దేశంతో స్థలాన్ని దాతృత్వం ఇవ్వడం అభినందనీయమని డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు మాట్లాడుతూ దామేగుంట గ్రామంలో గడిచిన నాలుగేళ్లలో ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి చొరవతో రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. గ్రామాలు అభివృద్ధి చేయడంలో ముందుండాలని చెప్పారు. కోవూరు నియోజకవర్గంలో అభివృద్ధి మార్గదర్శిగా నిలుస్తున్నారని, ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పి సుబ్రహ్మణ్యం, ఆర్డబ్ల్యూఎస్ డిఈ ఈటీ ప్రకాష్, ఏఈ ఏ రమేష్, ఏవో లక్ష్మి, ఏపిఎం రుక్మిణి, తదితరులు పాల్గొన్నారు.

ట్యాంక్ బండ్‌పై కొలువుదీరిన గణనాథులు

ప్రజాశక్తి-ఉదయగిరి

ట్యాంక్ బండ్‌పై అమ్మకానికి సిద్ధమైన బుధవారం గణనాథులు కొలువు దీరారు. 19న వినాయక చవితి సందర్భంగా ముందుగానే భక్తులను ఆకర్షించేందుకు ట్యాంక్ బండ్‌పై గణనాథుని విగ్రహాలు వెలిశాయి. అత్యంత వైభవంగా జరిగే ఈ ఉత్సవాలలో భక్తులను ఆకట్టుకునే విధంగా రకరకాల విగ్రహాలను విక్రయదారులు కొనుగోలుకు సిద్ధం చేశారు. ఏడాది పుష్కలంగా ఉండటంతో అధికంగా విగ్రహాలు కొనుగోలు చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని విక్రయదారులు ఆశాభావం వ్యక్తం చేస్తూ విగ్రహాలను ముందస్తుగా బుక్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. దాంతో మండల చుట్టుపక్క గ్రామాల ప్రజలు ఆసక్తి చూపుతున్నారు.

'ఆర్ఎస్ఆర్'లో కృష్ణాష్టమి వేడుకలు

ప్రజాశక్తి-బిట్రగుంట

ఆర్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ పాఠశాలలో బుధవారం శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని గోపిక శ్రీకృష్ణుని వేషధారణతో విద్యార్థులు గోపికల వేషధారణతో అలరించారు. విద్యార్థులు శ్రీకృష్ణ భజన ఉట్టి కొట్టడం కోలాటం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల చైర్మన్ ఆదిలక్ష్మి, ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ ఎన్.ఎల్ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి విద్యా సంస్థల పనిచేస్తున్న ఆధ్యాపకులకు, విద్యార్థులకు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఆధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి : విందుపై అంటే సర్వజనులకు బంధువు అని ప్రతిభ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ నిమ్మగూడెం మురళి పేర్కొన్నారు. జలదంకి యాదవ కాలనీలోని శ్రీకృష్ణ మందిరంలో బుధవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు పలువురు ఉపవాస దీక్షలు చేపట్టి ప్రసాదాలు పంపిణీ చేశారు. కోలాటంతో గ్రామంలో కోలాహలం నెలకొంది. చిన్నారులు శ్రీకృష్ణుని వేషధారణలో అలంకరించి ఆనందోత్సాహాలతో పండుగను నిర్వహించారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పట్టణంలోని పలు పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చిన్ని కృష్ణుని వేషధారణలో ఉట్టి కొట్టడం దొంగిలించడం వంటి ఆటలను ఆడించారు. చిన్ని కృష్ణుని లీలలను విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. అనంతరం విద్యార్థులు స్వీట్లు పంపిణీ చేశారు. అల్లూరి రిక్రింగ్ శ్రీ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మేకపాటి శైలజ, విద్యార్థులు, తల్లులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా సాధన కమిటీ అధ్యక్షులు డాక్టర్ వేణుగోపాల్

ఉదయగిరి జిల్లాకు సహకరించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

జయహో ఉదయగిరి జిల్లా కావాలని నినాదాన్ని దాసరిపల్లి వాసులతో జిల్లా సాధన కమిటీ అధ్యక్షులు డాక్టర్ వేణుగోపాల్ మారుమోగించారు. బుధవారం మండల పరిధిలోని దాసరపల్లి గ్రామంలో పల్లెల్లో రచ్చబండ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ఉదయగిరిని జిల్లా చెయ్యాలని డిమాండ్ చేయాల్సిన సమయం ఆసన్నమైందని అందుకు మెట్ట మండలాల ప్రజలు సహకరించాలన్నారు. 8 మండలాలలో ప్రజలను చైతన్య పరిచే దిశగా జిల్లా సాధన కమిటీ కార్యక్రమం రూపొందించి ఈ అవగాహన కార్యక్రమంతో ప్రజలకు జిల్లా ఆవశ్యకతను వివరిస్తున్నామన్నారు. జిల్లా సాధనతో జరిగే ప్రయోజనాలు మనకు జరిగిన అన్యాయం ఈ ప్రాంత నైసర్గిక స్వరూపాన్ని వివరించి జిల్లా కావాలని డిమాండ్‌ను వారితో జయహో ఉదయగిరి జిల్లా అనిపించి జిల్లా అవసరం ప్రాధాన్యతపై వారి మధ్య చర్చకు తెరలేపారు. అనంతరం జిల్లా ఉద్యమ నాయకులు షేక్ దస్తగిరి అహ్మద్, షేక్ ఖాదర్ బాషా వారిదైన శైలిలో జిల్లా ప్రాధాన్యతను చాటారు. కార్యక్రమంలో ఎం.పి.టి.సి. షేక్ సుభాన్, సర్పంచ్ షేక్ గౌస్ మొహిద్దీన్, జాఫర్ మొహిద్దీన్, వెంగళరెడ్డి, షేక్ అలిజాన్, విశ్రాంత ఉపాధ్యాయులు రమణయ్య, ఓబుల్ రెడ్డి, రమణయ్య పాల్గొని తమ మద్దతు తెలిపారు.

మర్రిపాడులో ఎంఎల్ఎ ఆనం పర్యటన

ప్రజాశక్తి-మర్రిపాడు

వెంకటగిరి ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి బుధవారం మండలంలో పర్యటించారు. నందవరంలో జరిగిన వివాహ కార్యక్రమంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. మర్రిపాడులో ఇటీవల అనారోగ్యంతో ఎఔతి చెందిన కొండమ్మ, ప్రభావతమ్మ ఉత్తర క్రియలలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం నారాయణ గెస్ట్ హౌస్‌లో నాయకులతో కలసి పత్రికా విలేకరులతో మాట్లాడారు. వైసిపి నాలుగేళ్ల పాలనలో దళిత, గిరిజనుల సబ్‌ప్లాన్ గురించి ఎక్కడా ప్రస్తావించలేదన్నారు. దానికి కేటాయించిన నిధులు దళితులకు ప్రయోజనాలకు, గిరిజనుల ఆర్థికాభివృద్ధికి ఎక్కడా లేదన్నారు. భీమవరం సొసైటీ మాజీ చైర్మన్ చిన్నారెడ్డి, మాజీ మండలాధ్యక్షులు పుట్టం బ్రహ్మానందరెడ్డి, నాయకులు నారాయణ, జనార్ధన్, శ్రీనివాసులు నాయుడు, నాయబ్ రసూల్, గూడాల శ్రీనివాసులు, మైనారిటీ నాయకులున్నారు.

హాస్టళ్లలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ సందర్శన

ప్రజాశక్తి-కావలి రూరల్

విద్యారంగా నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి జిల్లావ్యాప్తంగా చేపట్టిన జీపుజాతా కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని ప్రభుత్వ, ప్రయివేటు స్కూల్, హాస్టల్, కాలేజీల విద్యార్థులతో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ బందం నాయకులు మాట్లాడి వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు పి.శ్రీనివాసులు, ఎంవి రమణ మాట్లాడుతూ గవర్నమెంట్ హాస్టల్లో మూడు నెలలు గడుస్తున్నా ఇంతవరకు విద్యార్థులకు ట్రంకు పెట్టెలు, బెడ్ షీట్లు, ప్లేట్లు, గ్లాసులు, విద్యార్థులకు మెస్‌ఛార్జీలు నామమాత్రంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వం నుండి మెస్ బకాయిలు గత నాలుగు నెలల నుండి ఇంతవరకు విడుదల కాలేదన్నారు. ఈ హాస్టల్‌లో ఎక్కువ మంది అవుట్‌సోర్సింగ్ టీచర్లు ఉన్నారని వీళ్లకి పూర్తిస్థాయిలో ప్రభుత్వం నుండి జీతాలు కూడా సక్రమంగా రావడం లేదన్నారు. విద్యార్థులకు ప్రతినెలా ఒక్కసారైనా మెడికల్ చెకప్ కూడా జరగడం లేదని తెలిపారు.

బిసి హాస్టల్-1 వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి

మంగళవారం సాయంత్రం వెంగళరావు నగర్‌లోని బిసి హాస్టల్-1 పరిశీలించడానికి ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ బృందం వెళ్లి అక్కడ విద్యార్థులతో మాట్లాడేందుకు ప్రయత్నించగా ఫూటుగా మద్యం సేవించి హాస్టల్‌కు వచ్చిన వార్డెన్ విద్యార్థి సంఘాల నాయకులను దురుసుగా మాట్లాడారని తెలిపారు. 'ఎవరు పర్మిషన్ ఇచ్చారని, ఇక్కడికి ఎందుకు వచ్చారని, ఇది నా హాస్టల్ పోండి రా బయటకు వెళ్లిపోండి అంటూ భౌతిక దాడికి యత్నించాడని తెలిపారు. పోలీస్ యంత్రాంగాన్ని పిలిపించి తమను బయటికు నెట్టు వేయడం జరిగిందన్నారు. వార్డెన్‌కు నిరసనగా అర్ధరాత్రి రెండు గంటల వరకు నినాదాలు చేశామన్నారు. పట్టణంలో ఉన్న విద్యారంగ సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లే విధంగా ఈ జాతా బృందం కృషి చేస్తుందని తెలియజేశారు. అనంతరం ఈ జీపుజాతా కావలి నుండి ఉలవపాడుకు బయల్దేరి వెళ్లింది. కార్యక్రమంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నరసింహం, శ్రీహర్ష, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాలాజీ, నరేంద్ర, జిల్లా కమిటీ సభ్యులు సుమన్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వంగదాటి శ్రీను, చైతన్య, ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ కావలి పట్టణ నాయకులు ఉదయ్, అజయ్ కుమార్, పెంచలనరసింహం, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విద్యార్థి సంఘాల నాయకులు

- అడ్డుకున్న వెంకటగిరి ఎంఎల్ఎ ఆనం
- సెలవులోనూ పాల్గొన్న విఆర్ఓలు, వలంటీర్లు
- ఫోన్ ద్వారా జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు

వలంటీర్లతో రహస్య మంతనాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

శ్రీ కృష్ణ జన్మాష్టమి ఆరాధించుకునే సమయంలో, అందులో సెలవు దినం సంగం అగ్రికల్చర్ ప్రైమరీ కోఆపరేటివ్ సొసైటీ భవనంలో ఓటరు జాబితా అక్రమాలకు అధికార పార్టీ నాయకులు పాల్పడ్డారని ఆత్మకూరు టిడిపి ఇన్‌ఛార్జి వెంకటగిరి ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆత్మకూరు పురపాలక పరిధిలోని నెల్లూరు పాలెం ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెలవు దినం అయినప్పటికీ కూడా కార్యాలయం పోలీస్ స్టేషన్, తహశీల్దార్, ఎంపిడిఓ కార్యాలయం ఎదురుగా ఉన్న అగ్రికల్చర్ ప్రైమరీ కో-ఆపరేటివ్ సొసైటీ భవనంలో అధికారులు లేకుండానే వైసిపి నాయకులు, విఆర్ఓలు ఇద్దరూ కొంతమంది వలంటీర్లతో, అధికార పార్టీ నాయకులతో ఇక్కడ ఈ సమావేశం ఏర్పాటు చేసుకొన్నారన్నారు. ఈ సమావేశంలో వాళ్లకి ఓట్లు చేర్చడం ఓట్లు తొలగించడం, అలాగే ప్రతి వంద కుటుంబాలలో వాళ్లను కలిసి వీళ్లు వైసిపి పార్టీ వాళ్లా.. టిడిపి వాళ్ల.. లేకుంటే మరో పార్టీయా అని ఎంక్వయిరీ చేసే వివరాలు కనుక్కొనే కార్యక్రమం జరుపుతున్నారని తెలిపారు. గడిచిన రెండు రోజుల నుండి జరుగుతుందని ముందు అధికారులకు ఈ విషయం గురించి తెలుసు కానీ ఒక్క అధికారి కూడా ఇటువైపు తలపెట్టి చూసినట్టు పరిస్థితి లేదని విమర్శించారు. సంగం వలంటీర్లు అందరినీ పిలిపించి చేపట్టే ఈ కార్యక్రమంలో మహిళా వలంటీర్లు ఎవరికి చెప్పుకోవాలో అర్థం గాక తీవ్ర ఇబ్బందులకు గురయ్యారన్నారు. వైసిపి వారివి అర్హత లేనివి కూడా ఎలా చేర్చాలి చేస్తున్నారన్నారు. ఈ విషయం నా దష్టికి వచ్చిన వెంటనే ఆర్ఓ అయినా ఆర్‌డిఓ, జెసి, కలెక్టర్లను ఫోన్లోనే తెలిపామన్నారు. ఈ జిల్లాలో ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఏమిటీ.. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పనిచేసే అధికార యంత్రాంగం దుస్సాహసం ఏమిటీ.. ఇలాంటి పరిస్థితి రావడం దురదృష్టకరం అన్నారు. సార్వత్రిక ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల కమిషన్ చర్యలు చేపట్టిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషనర్లకు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు వినతులు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఆయన రాష్ట్రంలో ఓటరు జాబితాలో జీరో డోర్ నంబర్, డోర్ నెంబర్, జీరో డోర్ నెంబర్లు ఉన్నాయని తెలిపారు. ఒక్క కుటుంబంలో 40 నుంచి 100 వరకు ఓట్లు ఉన్నాయన్నారు. వీరందరూ ఎక్కడ ఉన్నారో తెలియదని, చూడాలన్నారు. రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణ క్రమంగా మారిందని తెలపాలన్నారు. అధికార పార్టీ 2014 ఓట్లు జాబితా తీసుకొని వెళ్లి ఇవి పరిశీలిస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ న్యాయం చేస్తారని ఆశాభావంతో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. టిడిపి నాయకులు తుమ్మల చంద్రారెడ్డి, కేత విజయభాస్కర్ రెడ్డి, పు టం బ్రహ్మానందరెడ్డి, పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, తిరుపతి నాయుడు, శ్రీధర్ నాయుడు తదితరులున్నారు.

మాట్లాడుతున్న వెంకటగిరి ఎంఎల్ఎ ఆనం

ప్రజాశక్తి-సంగం : స్థానిక ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో స్థానిక వైసిపి నాయకులు వలంటీర్ల తో రహస్యంగా నిర్వహిస్తున్న సమావేశం వద్దకు మాజీ మంత్రి, వెంకటగిరి ఎంఎల్ఎ ఆనం రామనారాయణ రెడ్డి చేరుకుని అక్కడే బైఠాయించారు. అధికారిక కార్యాలయంలో అధికార పార్టీ నాయకులు వలంటీర్లతో సమావేశం ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. అక్కడి నుండే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అధికార పార్టీ నాయకులు వలంటీర్లను అడ్డం పెట్టుకొని అధికార దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. టిడిపి ఓట్లు తొలగించేందుకే అధికార పార్టీ నాయకులు ఈ కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. వలంటీర్ల సమావేశంపై ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. వైసిపి నాయకులు వలంటీర్లను వాడుకుని టిడిపి ఓట్లను తొలగిస్తూ తమకు అనుకూలమైన ఓట్లను చేర్చుకుంటున్నారంటూ ఎంఎల్ఎ ఆనం ఆరోపించారు. రెండు రోజులుగా వైసిపి నాయకులు వలంటీర్లతో ఓట్ల తొలగింపు ప్రత్యేక కొనసాగిస్తుంటే జిల్లా అధికార యంత్రాంగం ఏం చేస్తుందంటూ ప్రశ్నించారు. వైసిపి నాయకులతో కలిసి స్థానిక రెవెన్యూ అధికారులను కొందరిని గుర్తించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

జన్మదిన వేడుకలో పాల్గొన్న మాలేపాటి

మలిశెట్టి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కావలి

టిడిపి రాష్ట్ర కార్యదర్శి, కావలి మాజీ ఎఎంసి చైర్మన్, యువగళం పాదయాత్ర అలంకరణ కమిటీ సభ్యులు మలిశెట్టి వెంకటేశ్వర్లు జన్మదినం సందర్భంగా బుధవారం మానస హాల్ సెంటర్ వద్ద జరిగిన జన్మదిన వేడుకల్లో కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు విచ్చేశారు. శాలువాలు, పూలమాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాన్ని అందించి, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. భారి కేకును కత్తిరించి వచ్చిన పార్టీ శ్రేణులకు, అభిమానులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. నిండునూరేళ్లు అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని మాలేపాటి కోరుకున్నారు.

పాతూర్లో తాగునీటికి కటకట..

ప్రజాశక్తి-కావలి

ఇళ్లముందు ట్యాంకర్ల నీటికోసం పీపాలు సిద్ధం చేసుకున్న ప్రజలు

కావలి పట్టణంలో మున్సిపాలిటీ పరిధిలో పలుచోట్ల మున్సిపల్ కొళాయిల్లో తాగునీరు రాక ప్రజలు కటకట లాడుతున్నారు. నీటి గుంతల్లో, బావుల్లో, బోరుల్లో నీరురాక ఇళ్లలో నీరులేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కడ చూసినా పైప్‌లైన్లు రిపేర్లు చేస్తున్నామంటూ మున్సిపల్ అధికారులు చెబుతున్నారు. కానీ వాటి రిపేర్లు మాత్రం పూర్తి కావడం లేదు. ముఖ్యంగా పాతూరులో దాదాపు 10రోజుల నుండి ప్రజలకు తాగునీరు అందడం లేదు. దాంతో ఇరుగుపొరుగుల ఇళ్లల్లో ఉన్న బోరునీళ్ల కోసం మహిళలు బిందెలు తీసుకుని తిరుగుతున్నారు. మున్సిపల్ కొళాయిల్లో నీరు రావడానికి సమయం పట్టే పరిస్థితుల్లో కనీసం ట్యాంకర్ల ద్వారానైనా తాగునీరు సరఫరా చేయాలని ప్రజలు కోరుతున్నారు. బాపూజీ నగర్లో, కోళ్లఫారం (ప్రగతి నగర్) సెంటర్‌లో, వైకుంఠపురంలో, కచ్చేరిమిట్టలో, రాజా వీధిలో, గాయత్రి నగర్‌లో, బాలకృష్ణారెడ్డి నగర్, ముసునూరు చంద్రబాబు నాయుడు కాలనీలో శ్రామిక జనం నివసించే పలు ప్రాంతాల్లో ప్రజల దాహార్తిని తీర్చే నాథుడేలేడు. కొన్ని ప్రాంతాల్లో బోర్లు, బావులు ఉన్నా, వాటి నిర్వహణపట్ల అధికారులు నిర్లక్ష్యం వహించడం వలన అవి వాడుకలో లేకుండా పోయాయి. అలాంటి ప్రాంతాల్లో లక్షలాదిరూపాయలు ఖర్చుపెట్టి ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తున్నా, అవి చాలడం లేదని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ట్యాంకర్లు వచ్చినపుడు నీరు నిల్వ చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ రోడ్లపై పీపాలు తెచ్చిపెట్టుకున్నారు. అవి నిండితేనే, ఇతరులకు నీరు ఇవ్వకపోతుండడం వల్ల అందరికీ నీళ్లు అందడం లేదని ప్రజలు చెబుతున్నారు. ఎక్కడైనా పైప్‌లైన్లు రిపేర్లయితే రోడ్లు తవ్వేసి, ఆ తరువాత వాటిని పట్టించుకోవడం లేదని, వాటి రిపేర్లు పూర్తి చేస్తే నీటి ఇబ్బందులు తీరుతాయని ప్రజలంటున్నారు. కాని అధికార పార్టీ ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి "గడపగడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో పాల్గొంటున్నారు. అధికారులు ఇదే సందుగా భావించి, డ్యూటీలు మానేసి, వైసిపి నేతలతో చట్టాపట్టాలేసి వారికి ఓట్లు సంపాదించి పెట్టేందుకు పోటీలు పడుతున్నారని ప్రజలు అంటున్నారు. ఈ కార్యక్రమాల్లో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొంటుండడంతో మున్సిపాలిటీలో ఎక్కడ పనులు అక్కడ ఆగిపోయి ఉన్నాయని ఆరోపణలున్నాయి. అక్కడికి మొన్న 31వ వార్డు, నిన్న 30వ వార్డు, నేడు పాతూరు ప్రాంతంలోకూడా తాగునీటి గురించి ఎంఎల్ఎను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి, పట్టణంలో పలు ప్రాంతాల్లో ఆగిపోయి ఉన్న పైప్‌లైన్ రిపేర్లు పూర్తి చేసి, మున్సిపల్ కొళాయిల ద్వారా ప్రజలకు తాగునీరు అందించాలని ప్రజలు కోరుతున్నారు. పట్టణంలో నిరుపయోగంగా ఉన్న తాగునీటి బోర్లు, బావులు కూడా మరమ్మతులు చేయించి నీరు అందించాలని పట్టణ దాహార్తులైన పురప్రజలు కోరుతున్నారు. భూగర్భజలం వృద్ధి చెందేందుకు పట్టణంలోని తాగు, సాగు నీటిగుంతలను సోమశిలజలాలతో నింపితే భూగర్భజలం ఉండి, బావుల్లో, బోర్లలో నీరువచ్చి, ప్రజల దాహార్తి తీరగలదని ప్రజలు కోరుతున్నారు.

వాడకం లేక చెడిన తాగునీటి బోరు

ఉదయగిరి రోడ్డులో తగ నెలరోజులుగా పైప్‌రిపేరు చేస్తున్న దృశ్యం

బాపూజీనగర్లో ప్రతి నెలకు రిపేరవుతున్న మున్సిపల్ పైప్‌లైను

నిత్యావసరాలు వితరణ

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం నివాసులు సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని కె.మానస సహకారంతో కాలేరుగుంట సమీపంలో రోడ్డు పక్కన పట్టలతో ఇల్లు నిర్మించుకుని జీవనం సాగిస్తున్న అంధ వృద్ధ యాచకుడు కన్నయ్యకు, ఇందిరా నగర్లో ఉన్న మరో అంధ వృద్ధుడు ఫ్రాంచైజ్‌కి నిత్యావసర వస్తువులు, బియ్యం, నగదును సంయుక్త సేవాసంస్థ అందజేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఎమ్ అజిత్ బాబు, విశ్రాంత ఉపాధ్యాయులు బి.కొండయ్య, వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొని నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బి.కొండయ్య మాట్లాడుతూ సంయుక్త సేవా సంస్థ ద్వారా చేస్తున్న సేవలను అభినందించారు.

Notice U/o 21 Rule 54 CPC
మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
E.P.No.2/2023
O.S.No.168/2018
కూరపాటి బలరాం చౌదరి - DHR / వాది
Vs
మంగపాటి ప్రసాద్ - JDR / ప్రతివాది
To,
మంగపాటి ప్రసాద్, తండ్రి **చినకొండయ్య,** వరపర్ల వారిపాలెం, కందుకూరు టౌన్ మరియు మునిసిపాలిటీ, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా.
పై ఇ.పి. నెంబరులో డి.హెచ్.ఆర్. ఇ.పి. మొత్తం రాబట్టుకొనుటకు ఇ.పి.షెడ్యూల్ ఆస్థిని జప్తు నిమిత్తం నీ మీద ఇ.పి. దాఖలు చేసియుండుట వలన మీరు స్వయంగా కానీ, మీ నుంచి సంపూర్ణ సంజాయిషీ పొందిన లాయరు ద్వారా గానీ సదరు ఇ.పి. ప్రత్యుత్తరములు చెప్పగలందుకు **తే20-09-2023 దికి** వాయిదా వేయబడియున్నది. కావున పై తేదీన **ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి యెదుట హాజరై మీ సంజాయిషీ తెలుపుకో వలసినదిగా మిమ్మల్ని ఆదేశించడమైనది. లేనియెడల మీ పరోక్షమందు పై ఇ.పి. ఆస్థి జప్తును తీర్మానించెదరు.
వాయిదా తేది: 20-09-2023
పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
శ్రీ టి.గోపాలకృష్ణ మూర్తి
వాది తరపు లాయరు.

Notice U/o 21 Rule 54 CPC
మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
E.P.No.5/2023
O.S.No.156/2018
కూరపాటి కృష్ణయ్య - DHR / వాది
Vs
మంగపాటి ప్రసాద్ - JDR / ప్రతివాది
To,
మంగపాటి ప్రసాద్, తండ్రి **చినకొండయ్య,** వరపర్ల వారిపాలెం, కందుకూరు టౌన్ మరియు మునిసిపాలిటీ, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా.
పై ఇ.పి. నెంబరులో డి.హెచ్.ఆర్. ఇ.పి. మొత్తం రాబట్టుకొనుటకు ఇ.పి.షెడ్యూల్ ఆస్థిని జప్తు నిమిత్తం నీ మీద ఇ.పి. దాఖలు చేసియుండుట వలన మీరు స్వయంగా కానీ, మీ నుంచి సంపూర్ణ సంజాయిషీ పొందిన లాయరు ద్వారా గానీ సదరు ఇ.పి. ప్రత్యుత్తరములు చెప్పగలందుకు **తే05-10-2023 దికి** వాయిదా వేయబడియున్నది. కావున పై తేదీన **ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి యెదుట హాజరై మీ సంజాయిషీ తెలుపుకో వలసినదిగా మిమ్మల్ని ఆదేశించడమైనది. లేనియెడల మీ పరోక్షమందు పై ఇ.పి. ఆస్థి జప్తును తీర్మానించెదరు.
వాయిదా తేది: 05-10-2023
పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
శ్రీ టి.గోపాలకృష్ణ మూర్తి
వాది తరపు లాయరు.